క్లుప్తంగా

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



మండల స్థాయిలో ప్రథమ బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి సాధించారు. ఇటీవల రాజమహేంద్రవరంలోని శ్రీ సత్యసాయి గురుకులంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల ల్యాబ్ ఇంచార్జి గుడివాడ దుర్గాభవాని అధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులు సాయి మణికంఠ, సాయిచరణ్‌లు వాయిస్ కంట్రోల్డ్ వీల్‌చైర్ నమూనాను తయారు చేసి ప్రదర్శించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీహెచ్ బాలామణి, ఎంఈవో 2 సీహెచ్ నెహ్రూజీలు విజేతలను అభినందించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

చాగల్లు: ఈ నెల 9, 10వ తేదీల్లో దారవరం బ్రాహ్మణగూడెం ఫీడర్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్ నారాయణ అప్పారావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్రాహ్మణగూడెం, దారవరం గ్రామాలతో పాటు ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. వ్యవసాయానికి ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా అందించనున్నట్టు పేర్కొన్నారు.

నిడదవోలు: పట్టణ పరిధిలోని నెహ్రూబొమ్మ సెంటర్‌లో ఆర్వోబీ పనులు జరుగుతున్న కారణంగా అక్కడ విద్యుత్ పనులు చేపట్టడం కోసం శుక్ర, శనివారాల్లో రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తునట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నారాయణ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీ బొమ్మసెంటర్, రైల్వేగేట్ ఏరియాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గృహ, వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు.

ఫ్లెక్సీలు తొలగించండి



యర్నగూడెంలో బస్టాండ్ కనిపించకుండా కట్టిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు

దేవరపల్లి: మండలం యర్నగూడెం బస్టాండ్ పలు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలకు నిలయంగా మారింది. దీంతో ప్రయాణికులు బస్టాండ్‌కు వెళ్లాలంటే అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రయాణికుల కోసం కట్టారా? రాజకీయ నాయకుల ప్రచార ఆర్భాటం కోసం కట్టారా అని అధికారులను ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్‌కు అడ్డంగా భారీ ఫ్లెక్సీలు పెట్టడంతో బస్సులు బస్టాండ్‌కు రావడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. దీంతో పాటు బస్టాండ్ పై అంతస్తులో గల శాఖా గ్రంథాలయం పూర్తిగా కనిపించకుండా పోయింది. సుమారు 20 ఏళ్ల క్రితం దాతల సహకారంతో జన్మభూమి నిధులతో బస్టాండ్, శాఖా గ్రంథాలయం భవనాలను నిర్మించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

10 నుంచి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

తాళ్లపూడి: తాళ్లపూడిలోని నక్క చిట్టిబాబు ఇండోర్ స్టేడియం నందు సంక్రాంతి సందర్భంగా 10వ తేదీ నుంచి అండర్-15, అండర్-13, అండర్-10 విభాగాల్లో బాల బాలికలు, యువకులకు షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు తాళ్లపూడి బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్, అధ్యక్షులు ఆనంద్ లు మంగళవారం తెలిపారు. 10, 11, 12వ తేదీలలో టోర్నమెంట్ జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఈ ప్రాంతానికి చెందిన ఆటగాళ్లు ఉండాలనే ఇక్కడ శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందని బ్యాడ్మింటన్ కోచ్ వీరభద్రం పేర్కొన్నారు.

సంపద చెత్త పాలు!

- నిర్లక్ష్యం నీడలో సంపద కేంద్రాలు
- గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే
- శాపంగా మారిన పర్యవేక్షణ లోపం
- పట్టనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీలు
- చోద్యం చూస్తున్న అధికారులు







ఖండవల్లి, పెరవలి, కాకరపర్రులలో నిరుపయోగంగా మారిన సంపద కేంద్రాలు

పెరవలి: గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గానూ వసతుల కల్పనకు ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరితో బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారుతోంది. గ్రామాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం ముడిపడి ఉండడంతో అందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. అయితే అధికారుల ఉదాసీనత, సక్రమ కార్యాచరణ లేక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. పారిశుద్ధ్య నిర్వహణ కోసం కార్మికులతో పాటు చెత్తా చెదారాలను పోగేసి వాటి నుంచి సంపద సృష్టించడానికి కావలసిన మౌలిక సదుపాయాలను గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమకూర్చింది. గత ప్రభుత్వంలో నిడదవోలు నియోజక వర్గంలో రూ.8 కోట్ల నిధులతో సంపద కేంద్రాలకు షెడ్లు, రిక్షాలు, ఆటోలు, ట్రై సైకిళ్లు, డస్ట్‌బిన్‌లు సమకూర్చారు. ఏ ఆశయంతో వీటిని గ్రామాలకు అందించారో ఆ ఆశయం మాత్రం నెరవేరకుండా పోయింది. దీంతో సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి.

ఏర్పాటుకు రూ.1.67 కోట్ల ఖర్చు

పెరవలి మండలంలో 18 గ్రామాల్లో 18 సంపద కేంద్రాలకు షెడ్లు నిర్మించారు. గ్రామ స్థాయిని బట్టి రూ.5 నుంచి రూ.8 లక్షల వరకు ఖర్చు చేసి వీటిని నిర్మించారు. 18 షెడ్లకు రూ.1.17 కోట్లు ఖర్చు చేశారు. ట్రై సైకిళ్లు ఒక్కొక్కటి రూ.31,400 చొప్పున రూ.21.66 లక్షల విలువైన 69 ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. 24 ఆటోలకు గాను రూ.24 లక్షలు, రూ.3.58 లక్షల విలువైన డస్ట్‌బిన్‌లు వెరసి పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.1.67 కోట్లు ఖర్చు చేసింది. ఇంత చేసినా ఇప్పటివరకు గ్రామాల్లో వీటిని వినియోగంలోకి తీసుకు రాలేదంటే అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అవగతం చేసుకోవచ్చు.

తగ్గిన పనిభారం

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా గత ప్రభుత్వాల కన్నా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత శాఖకు ఒక అధికారిని నియమించటంతో ఉద్యోగుల సంఖ్య గ్రామ స్థాయిలో బాగా పెరిగింది. దీంతో పంచాయతీలపై పనిభారం తగ్గింది. పారిశుధ్య నిర్వహణకు కావాల్సిన సమయం, సిబ్బంది అందుబాటులో ఉన్నా పంచాయతీల ఉదాసీనతపై స్థానికులు నివ్వెర పోతున్నారు.

ఎరువు తయారీపై దృష్టి



"సంపద కేంద్రాల వద్ద ఎరువులు తయారు చేయటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రస్తుతం సంపద కేంద్రాల వద్ద చెత్తా చెదారాలు సిద్ధంగా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో ఎరువు తయారు చేస్తున్నాం. ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఎరువు మాత్రం అందుబాటులోకి రాలేదు."

– సీహెచ్ వెంకట రమణ, ఎంపీడీఓ, పెరవలి.



వెంకట్రాయపురం, అజ్జరం గ్రామాలకు వెళ్లే రహదారిలో పేరుపోయిన చెత్త

విధుల పట్ల కార్యదర్శుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే అభివృద్ధి కుంటు పడుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ముచ్చటగా మూడు గ్రామాల్లోనే..

పెరవలి మండలంలో 18 గ్రామాలకు గానూ కేవలం మూడు గ్రామాల్లో మాత్రమే ఎరువు తయారవుతోంది. అజ్జరం, కానూరు, నడుపల్లి గ్రామాల్లో మాత్రమే ఎరువు తయారవుతూ సంపద కేంద్రాలు వినియోగంలో ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో నామమాత్రంగా కూడా పని చేయటం లేదు. కొన్ని గ్రామాల్లో అయితే షెడ్లు కొత్తవి కొత్తగానే ఉన్నాయి. గుప్పెడు చెత్తకూడా ఈ షెడ్లలో వేయకపోవడం పాలకుల పనితీరుకు అద్దం పడుతోంది.

గండి చెరువుపై చెత్త తొలగించండి



చెరువు గట్టుపై చెత్తను తొలగించాలని ఆందోళన చేస్తున్న ఆయకట్టు రైతులు

దేవరపల్లి: యర్నగూడెంలో గండి చెరువు గట్టుపై వేయడం చెత్తతో చెరువు తూములు పూడుకుపోతున్నాయని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చెత్తను తొలగించాలని ఆయకట్టు రైతులు బుధవారం ఆందోళన నిర్వహించారు. చెరువు నుంచి దిగువ ఆయకట్టుకు నీరు విడుదలయ్యే తూములు మూసుకుపోతున్నట్టు వాపోయారు. ప్రధాన రహదారి పక్కన చెత్త చేయడం వల్ల శునకాలు చేరడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. తక్షణం గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి చెత్తను తరలించి చెరువును కాపాడాలని కోరారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి అమ్మిరాజు రైతులతో చర్చించారు. గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం లేక ఇబ్బంది పడుతున్నట్లు ఆయన తెలిపారు. స్థలం కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయంలో లేఖ ఇచ్చినట్టు వివరించారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రెండు రోజుల్లో చెత్తను ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించే ఏర్పాటు చేస్తానన్నారు.

పీహెచ్‌సీకి సామగ్రి అందజేత



దొమ్మేరు పీహెచ్‌సీకి అవేర్ గ్రూపు సంస్థ అందజేసిన సామగ్రి

కొవ్వూరు: దొమ్మేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హైదరాబాద్‌కి చెందిన అవేర్ గ్రూపు సంస్థ ప్రతినిధులు బుధవారం వివిధ సామగ్రిని అందజేశారు. రోగులను తరలించేందుకు వినియోగించే స్ట్రక్చర్, వీల్ చైర్, ఇంజక్షన్ ట్రాలీ, ఓపీ టేబుల్, తాగునీటిని శుద్ధి చేసే ప్యూరిఫయర్ తదితర సామగ్రిని అందజేశారు. అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్, ప్రాజెక్టు డైరెక్టర్ పి.వరుణ్, ఆసుపత్రి వైద్యాధికారి ఎస్.ధర్మరాజు, పీహెచ్‌సీ సిబ్బంది, ఎస్‌బీఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెరువు గట్టు ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

- ఆక్రమణలను అడ్డుకున్న గౌడ సంఘం
- హైకోర్టు ఆదేశాలతో తొలగింపు పనులు చేపట్టిన అధికారులు



చిడిపి గ్రామంలో చెరువు గట్టు ఆక్రమణల తొలగింపును అడ్డుకున్న గౌడసంఘం సభ్యులు

కొవ్వూరు: చిడిపి గ్రామంలో రజకుల కులవృత్తి కోసం కేటాయించిన చెల్లాయమ్మ చెరువు గట్టు ఆక్రమణలకు గురైందని స్థానిక రజక సంఘం హైకోర్టును ఆశ్రయించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి పీఎస్ రామకృష్ణ పోలీసు, రెవెన్యూ అధికారుల సహకారంతో ఆక్రమణలు తొలగించే పనులు చేపట్టారు. గట్టుపై గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పలువురు గడ్డిమేనులు ఏర్పాటు చేసుకున్నారు. బుధవారం ఆక్రమణ తొలగింపు నిమిత్తం జేసీబీలు ఏర్పాటు చేయడంతో గౌడ సంఘం వర్గీయులు ఆక్రమణల తొలగింపును అడ్డుకున్నారు. చెరువు గట్టుపై కూర్చొనేందుకు అనువుగా సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. విశ్రాంతికి షెడ్డు, చిన్న పెట్టెలో కనకదుర్గ అమ్మవారి ఫోటోను ఉంచి గౌడ వర్గీయులు పూజలు చేసుకుంటున్నారు. అధికారులు ఆక్రమణల తొలగింపునకు పూనుకోవడంతో గౌడ వర్గీయులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో ఇరువర్గాల మధ్య గొడవకు దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయి. చివరకు ఆక్రమణల తొలగింపును అధికారులు తాత్కాలికంగా నిలిపివేయడంతో స్థానికులు శాంతించారు. ఆర్ఐ విశ్వేశ్వరరావు, ఇన్‌చార్జ్ వీఆర్వో సుబ్రహ్మణ్యేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీని యథావిధిగా కొనసాగించాలి

మాజీ మంత్రి తానేటి వనిత



ఆవపాడులో మాట్లాడుతున్న మాజీ మంత్రి తానేటి వనిత

నల్లజర్ల: రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని రాష్ట్ర మాజీ మంత్రి తానేటి వనిత డిమాండ్ చేశారు. బుధవారం ఇటీవల ఆవపాడులో వంగ నారాయణస్వామి మృతి చెందగా, అతని కుటంబ సభ్యులను వనిత పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆమె మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని కాపాడే సంజీవని ఆరోగ్యశ్రీ అన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మానవత్వంతో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆరు నెలల్లోనే ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించక పోవడంతో అవన్నీ వైద్యాన్ని నిలిపివేశాయన్నారు. ఇది నిరుపేద రోగులకు శాపంగా మారిందన్నారు. మరోవైపు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించే పని మొదలు పెట్టిందన్నారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ నిలిచి ఉద్యమిస్తుందన్నారు. అనంతరం ఆమె నల్లజర్ల, సింగరాజుపాలెం, గంటావారిగూడెం, అచ్చన్నపాలెంలలో ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ మండల కన్వీనర్ వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, ఎంపీటీసీ వామిశెట్టి పావనీకుమారి, ముప్పిడి వెంకటరత్నం, అచ్యుత వెంకటస్వామి, నాగు, మద్దూరి నాగేశ్వరరావు, తేజ, మేణ్ణి యువరాజు, తొమండ్రు రమేష్, చేబ్రోలు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో డెంగీ

గోపాలపురం: గ్రామంలో డెంగీ జాడలు కనిపించాయి. ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు నూతంగి జోషఫ్‌కు డెంగీ సోకినట్లు రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రి వర్గాలు బుధవారం తెలిపాయి. దీంతో బాలుడు తల్లిదండ్రులు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న బాలుడిని గోపాలపురంలో వైద్యం చేయించారు. ఎప్పటికీ తగ్గకపోవడంతో రాజమహేంద్రవరం తరలించగా అక్కడి నుంచి రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రిలో చేర్పించినట్లు తండ్రి తెలిపాడు. గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ఉప్పరగూడెం రోడ్డుపక్కన పందులు తిరుగుతున్నా సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని దోమల ఉధృతికి ఎటువంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు తెలిపారు. దీనిపై డాక్టర్ కె.చైతన్యను వివరణ కోరగా జ్వరం లక్షణాలు ఉన్నాయని గత వారం రోజులుగా పారిశుధ్య నిర్వాహణపై సంబంధిత పంచాయతీ అధికారులకు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

వరికి బీమా గడువు పొడిగింపు

నిడదవోలు : వరి పంటకు బీమా ప్రీమియం చెల్లింపు గడువును ఈనెల 15 వరకు బీమా కంపెనీలు పెంచాయి. ఇప్పటి వరకు బీమా చేయించుకోలేని రైతులు ఆర్‌బీకేల దగ్గరకు వెళ్లి చేయించుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన కులసర్వే (షెడ్యూల్డ్ కులాలు) వివరాలపై అభ్యంతరాల స్వీకరణ గడువును ఈ నెల 12 వరకు పెంచిందని ఆయన పేర్కొన్నారు.

ఆక్రమణల తొలగింపు పరిశీలన



ఆక్రమణల తొలగింపు ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పరిపాలన విభాగం రీజినల్ డైరెక్టర్ నరసింహారావు

కొవ్వూరు: పట్టణంలోని మొయిన్‌రోడ్డులో విజయ విహార్ హోటల్ వద్ద ఇటీవల మున్సిపల్ అధికారులు డ్రెయిన్‌పై మూసివేసిన సిమెంటు రాళ్లు, మెట్ల ఆక్రమణల తొలగింపు వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై మున్సిపల్ ఉన్నతాధికార్లకు ఫిర్యాదులు అందడంతో బుధవారం రాజమహేంద్రవరం మున్సిపల్ పరిపాలన విభాగం ఆర్డీ సీహెచ్ నాగ నరసింహారావు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చారు. డ్రెయిన్‌పై ఆక్రమణలు తొలగించిన ప్రదేశాన్ని పరిశీలించి స్థానిక దుకాణదారులతో మాట్లాడారు. సమీపంలో ఉన్న రెండు బిర్యానీ సెంటర్‌ల వద్ద పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఇబ్బందికరంగా ఉంటే అక్కడ కూడా నోటీసులు ఇచ్చి ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు గురించి స్థానిక కమిషనర్ టి.నాగేంద్రకుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అంగన్‌వాడీ కిచెన్ గార్డెన్ పరిశీలన

నల్లజర్ల: పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల్ని విచక్షణ రహితంగా వాడటంతో గాలితో పాటు నీరు, తిండి కలుషితం అవుతున్నాయని వీటిని తింటే శక్తిని ఇవ్వాల్సిన ఆహార ఉత్పత్తులు దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతున్నాయని వీటి నుంచి చిన్నారులు, బాలింతలు, గర్భిణులను రక్షించేందుకు పోతవరంలో 47, 48, 50 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి వివిధ రకాల ఆకుకూరలు, కాయగూరలు పండించే ఏర్పాటు చేసినట్టు పోతవరం ఉపసర్పంచ్ యేలేటి వెంకట సత్యనారాయణ వెల్లడించారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్‌ను ఉపసర్పంచ్‌తో కలసి గ్రామ కార్యదర్శి కె.మోషయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ సంకీర్తన మాట్లాడుతూ గర్భిణులు ఆకుకూరలు, కాయగూరలు తీసుకోవడం ద్వారా వైకల్యంతో కూడిన పిల్లలు జన్మించకుండా నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు అరుణ కుమారి, ఝాన్సీ, నిమ్మి కుమారి, ఆశ నాగ లక్ష్మి పాల్గొన్నారు.

శ్రీనివాసరావు కుటుంబానికి వైఎస్సార్ సీపీ నాయకుల పరామర్శ

చాగల్లు: చాగల్లులో ఇటీవల మృతి చెందిన వైఎఎస్సార్ సీపీ నాయకులు రాయుడు శ్రీనివాసరావు సంతాప సభ బుధవారం చాగల్లులో జరిగింది. ఈ కార్యక్రమానికి కొవ్వూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, బీసీ సంఘాల జేఏసీ ఉభయ రాష్ట్రాల అధ్యక్షులు మార్గాని నాగేశ్వరరావు, శ్రీనివాసరావులు కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. చాగల్లు, కొవ్వూరు మండల పార్టీ అధ్యక్షులు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, పార్టీ నాయకులు తోట రామకృష్ణ, స్థానిక పార్టీ నాయకులు కొరు శ్రీనివాసరావు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఉండ్రాజవరం: బాల్య వివాహాలను అరికట్టాలని, బాలికలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా అంతా కలసి పని చేయాలని ఎంపీడీవో రామారావు అన్నారు. ఉండ్రాజవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం కిశోరి వికాసంపై మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు మండల స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సక్సేనా రాజు, ఈవోపీఆర్డీ అంజనేయ శర్మ, ఐసీడీఎస్, అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

త్యాజంపూడిలో 12 నుంచి ఆటల పోటీలు

దేవరపల్లి: త్యాజంపూడిలో ఈ నెల 12వ ఏతేదీ నుంచి 14వ తేదీ వరకు మండలస్థాయి ఆటల పోటీలను డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు గట్టెం నాని, కొత్తపల్లి తాతారావు, ఎస్.భగత్ తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా సంక్రాంతి సందర్భంగా టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్టు భగత్ తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు జాతీయస్థాయి, అకాడమి క్రీడాకారులు ఉండకూడదన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు ఉంటుందన్నారు. 12న ఉదయం 9 గంటలకు టోర్నమెంట్ ప్రారంభమవుతుందన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో టోర్నమెంట్ జరుగుతుందన్నారు. 12న మండల స్థాయి వాలీబాల్ పోటీలు, 13న అండర్ 17 విభాగంలో కబడ్డీ, ఖోఖో, చెస్, చిత్రలేఖనం, పరుగుపందెం, స్లోసైక్లింగ్, 14న సీనియర్ విభాగంలో గోనె సంచులు, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రజా సంస్కృతి పెంపొందించాలనే ఆశయంతో పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

నిడదవోలు రూరల్: సంక్రాంతి పండగను పురస్కరించుకుని కోడిపందేలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ అన్నారు. మండలంలోని సింగవరంలో రెవెన్యూ, పోలీస్, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కోడిపందేలు, పేకాట, గుండాట, బెల్టుషాపుల నిర్వహణ తదితర అసాంఘిక కార్యక్రమాల నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మినారాయణ, ఎస్సై శోభన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

49 మంది సర్వీస్ ప్రొవైడర్ల ఎంపిక

నిడదవోలు : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బుధవారం 49 మంది సర్వీస్ ప్రొవైడర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఒక కుటుంబం – ఒక వ్యాపార వేత్త, వాక్ టు వర్క్‌లో భాగంగా పట్టణ పరిధిలో మహిళా సంఘాల కుటుంబ సభ్యులు ఎవరైనా సర్వీస్ ప్రొవైడర్లుగా పని చేయడానికి ఎంపిక చేస్తామన్నారు. అర్హులైన వారికి నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ జ్యోతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

రీ సర్వేకు గుడ్డిగూడెం ఎంపిక

గోపాలపురం: మండలంలోని గుడ్డిగూడెం గ్రామాన్ని రీ సర్వేలో భాగంగా ఎంపిక చేశామని తహసీల్దార్ కె. అజయ్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 20 నుంచి గుడ్డిగూడెం గ్రామంలో ఉన్న భూములను రీ సర్వే చేసి రైతుల భూముల వివరాలు, చనిపోయిన యజమానుల వివరాలు సేకరించి గ్రామ రెవెన్యూ అధికారితో అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు రీ సర్వే విధానానికి సహకరించాలని తహసీల్దార్ అజయ్‌బాబు తెలిపారు.

విద్య, వైద్యానికి మానవత పెద్దపీట

గోపాలపురం: విద్య వైద్యానికి మానవత స్వచ్ఛంద సంస్థ పెద్దపీట వేస్తోందని మానవత మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అన్నారు. వేళ్లచింతలగూడెం గ్రామానికి చెందిన కొలూరి శ్రీజ అగర్తలలో ఐఐటీ చదువుతోంది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మల్లిపూడి సతీష్ దంపతులు సతీష్ తండ్రి శ్యామ్యూల్ జ్ఞాపకార్థం బుధవారం ఆమె విద్య నిమిత్తం రూ.50వేల విలువ చేసే ల్యాప్‌టాప్‌ను బాలికకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ అన్న పదానికి సతీష్ మాస్టారు నిరూపించారని కొనియాడారు. మండలంలోని విద్యార్థుల అభివృద్ధికి, వైద్యానికి మానవత సంస్థ పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. కొలూరి శ్రీజకు మానవత మండల ఉపాధ్యక్షుడు రాపాక ఫణికిషోర్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ వుండవల్లి బోస్, మానవత సభ్యులు గెడ జోగేంద్రప్రసాద్, గుబ్బా లక్ష్మణరావు, కాట్రు బ్రహ్మానందం, కె.నాగరాజు, ముప్పన కృపావరప్రసాద్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

బ్లైండ్ పీపుల్ ట్రస్ట్‌కు విద్యార్థుల వితరణ

గోపాలపురం: మండలంలోని దొండపూడి సెయింట్ మేరీస్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు సేకరించిన రూ.లక్షా 42 వేల నగదును బుధవారం స్నేహ బ్లైండ్ పీపుల్ ట్రస్ట్ సభ్యులకు అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మార్గరేట్, రెజీనాలు తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

డైట్‌లో రంగోత్సవ్ పోటీలు

నల్లజర్ల: దూబచర్లలోని ఉపాధ్యాయ శిక్షణ సంస్థ(డైట్)లో బుధవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో విద్యార్థులకు రంగోత్సవ్ పోటీలు జరిగాయి. విజేతలైన విద్యార్థుల వివరాలను ప్రిన్సిపాల్ కమలకుమారి ప్రకటించారు. వీరంతా ఈనెల 21న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



మండల స్థాయిలో ప్రథమ బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి సాధించారు. ఇటీవల రాజమహేంద్రవరంలోని శ్రీ సత్యసాయి గురుకులంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల ల్యాబ్ ఇంచార్జి గుడివాడ దుర్గాభవాని అధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులు సాయి మణికంఠ, సాయిచరణ్‌లు వాయిస్ కంట్రోల్డ్ వీల్‌చైర్ నమూనాను తయారు చేసి ప్రదర్శించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీహెచ్ బాలామణి, ఎంఈవో 2 సీహెచ్ నెహ్రూజీలు విజేతలను అభినందించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

చాగల్లు: ఈ నెల 9, 10వ తేదీల్లో దారవరం బ్రాహ్మణగూడెం ఫీడర్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్టు ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ ఎస్ నారాయణ అప్పారావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్రాహ్మణగూడెం, దారవరం గ్రామాలతో పాటు ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. వ్యవసాయానికి ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా అందించనున్నట్టు పేర్కొన్నారు.

నిడదవోలు: పట్టణ పరిధిలోని నెహ్రూబొమ్మ సెంటర్‌లో ఆర్వోబీ పనులు జరుగుతున్న కారణంగా అక్కడ విద్యుత్ పనులు చేపట్టడం కోసం శుక్ర, శనివారాల్లో రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తునట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నారాయణ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీ బొమ్మసెంటర్, రైల్వేగేట్ ఏరియాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గృహ, వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు.

ఫ్లెక్సీలు తొలగించండి



యర్నగూడెంలో బస్టాండ్ కనిపించకుండా కట్టిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు

దేవరపల్లి: మండలం యర్నగూడెం బస్టాండ్ పలు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలకు నిలయంగా మారింది. దీంతో ప్రయాణీకులు బస్టాండ్‌కు వెళ్లాలంటే అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రయాణికుల కోసం కట్టారా? రాజకీయ నాయకుల ప్రచార ఆర్భాటం కోసం కట్టారా అని అధికారులను ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్‌కు అడ్డంగా భారీ ఫ్లెక్సీలు పెట్టడంతో బస్సులు బస్టాండ్‌కు రావడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. దీంతో పాటు బస్టాండ్ పై అంతస్తులో గల శాఖా గ్రంథాలయం పూర్తిగా కనిపించకుండా పోయింది. సుమారు 20 ఏళ్ల క్రితం దాతల సహకారంతో జన్మభూమి నిధులతో బస్టాండ్, శాఖా గ్రంథాలయం భవనాలను నిర్మించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

10 నుంచి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

తాళ్లపూడి: తాళ్లపూడిలోని నక్క చిట్టిబాబు ఇండోర్ స్టేడియం నందు సంక్రాంతి సందర్భంగా 10వ తేదీ నుంచి అండర్-15, అండర్-13, అండర్-10 విభాగాల్లో బాల బాలికలు, యువకులకు షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు తాళ్లపూడి బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్, అధ్యక్షులు ఆనంద్ లు మంగళవారం తెలిపారు. 10, 11, 12వ తేదీలలో టోర్నమెంట్ జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఈ ప్రాంతానికి చెందిన ఆటగాళ్లు ఉండాలనే ఇక్కడ శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందని బ్యాడ్మింటన్ కోచ్ వీరభద్రం పేర్కొన్నారు.

సంపద చెత్త పాలు!

- నిర్లక్ష్యం నీడలో సంపద కేంద్రాలు
- గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే
- శాపంగా మారిన పర్యవేక్షణ లోపం
- పట్టనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీలు
- చోద్యం చూస్తున్న అధికారులు







ఖండవల్లి, పెరవలి, కాకరపర్రులలో నిరుపయోగంగా మారిన సంపద కేంద్రాలు

పెరవలి: గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గానూ వసతుల కల్పనకు ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరితో బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారుతోంది. గ్రామాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం ముడిపడి ఉండడంతో అందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. అయితే అధికారుల ఉదాసీనత, సక్రమ కార్యాచరణ లేక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారింది. పారిశుధ్య నిర్వహణ కోసం కార్మికులతో పాటు చెత్తా చెదారాలను పోగేసి వాటి నుంచి సంపద సృష్టించడానికి కావలసిన మౌలిక సదుపాయాలను గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమకూర్చింది. గత ప్రభుత్వంలో నిడదవోలు నియోజక వర్గంలో రూ.8 కోట్ల నిధులతో సంపద కేంద్రాలకు షెడ్లు, రిక్షాలు, ఆటోలు, ట్రై సైకిళ్లు, డస్ట్‌బిన్‌లు సమకూర్చారు. ఏ ఆశయంతో వీటిని గ్రామాలకు అందించారో ఆ ఆశయం మాత్రం నెరవేరకుండా పోయింది. దీంతో సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి.

ఏర్పాటుకు రూ.1.67 కోట్ల ఖర్చు

పెరవలి మండలంలో 18 గ్రామాల్లో 18 సంపద కేంద్రాలకు షెడ్లు నిర్మించారు. గ్రామ స్థాయిని బట్టి రూ.5 నుంచి రూ.8 లక్షల వరకు ఖర్చు చేసి వీటిని నిర్మించారు. 18 షెడ్లకు రూ.1.17 కోట్లు ఖర్చు చేశారు. ట్రై సైకిళ్ల ఒక్కొక్కటి రూ.31,400 చొప్పున రూ.21.66 లక్షల విలువైన 69 ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. 24 ఆటోలకు గాను రూ.24 లక్షలు, రూ.3.58 లక్షల విలువైన డస్ట్‌బిన్‌లు వెరసి పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.1.67 కోట్లు ఖర్చు చేసింది. ఇంత చేసినా ఇప్పటివరకు గ్రామాల్లో వీటిని వినియోగంలోకి తీసుకు రాలేదంటే అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అవగతం చేసుకోవచ్చు.

తగ్గిన పనిభారం

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా గత ప్రభుత్వాల కన్నా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత శాఖకు ఒక అధికారిని నియమించటంతో ఉద్యోగుల సంఖ్య గ్రామ స్థాయిలో బాగా పెరిగింది. దీంతో పంచాయతీలపై పనిభారం తగ్గింది. పారిశుధ్య నిర్వహణకు కావాల్సిన సమయం, సిబ్బంది అందుబాటులో ఉన్నా పంచాయతీల ఉదాసీనతపై స్థానికులు నివ్వెర పోతున్నారు.

ఎరువు తయారీపై దృష్టి



“సంపద కేంద్రాల వద్ద ఎరువులు తయారు చేయటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రస్తుతం సంపద కేంద్రాల వద్ద చెత్తా చెదారాలు సిద్ధంగా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో ఎరువు తయారు చేస్తున్నాం. ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఎరువు మాత్రం అందుబాటులోకి రాలేదు.”

– సీహెచ్ వెంకట రమణ, ఎంపీడీఓ, పెరవలి.



వెంకట్రాయపురం, అజ్జరం గ్రామాలకు వెళ్లే రహదారిలో పేరుపోయిన చెత్త

విధుల పట్ల కార్యదర్శుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే అభివృద్ధి కుంటు పడుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ముచ్చటగా మూడు గ్రామాల్లోనే..

పెరవలి మండలంలో 18 గ్రామాలకు గానూ కేవలం మూడు గ్రామాల్లో మాత్రమే ఎరువు తయారవుతోంది. అజ్జరం, కానూరు, నడుపల్లి గ్రామాల్లో మాత్రమే ఎరువు తయారవుతూ సంపద కేంద్రాలు వినియోగంలో ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో నామమాత్రంగా కూడా పని చేయటం లేదు. కొన్ని గ్రామాల్లో అయితే షెడ్లు కొత్తవి కొత్తగానే ఉన్నాయి. గుప్పెడు చెత్తకూడా ఈ షెడ్లలో వేయకపోవడం పాలకుల పనితీరుకు అద్దం పడుతోంది.

గండి చెరువుపై చెత్త తొలగించండి



చెరువు గట్టుపై చెత్తను తొలగించాలని ఆందోళన చేస్తున్న ఆయకట్టు రైతులు

దేవరపల్లి: యర్నగూడెంలో గండి చెరువు గట్టుపై వేయడం చెత్తతో చెరువు తూములు పూడుకుపోతున్నాయని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చెత్తను తొలగించాలని ఆయకట్టు రైతులు బుధవారం ఆందోళన నిర్వహించారు. చెరువు నుంచి దిగువ ఆయకట్టుకు నీరు విడుదలయ్యే తూములు మూసుకుపోతున్నట్టు వాపోయారు. ప్రధాన రహదారి పక్కన చెత్త చేయడం వల్ల శునకాలు చేరడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. తక్షణం గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి చెత్తను తరలించి చెరువును కాపాడాలని కోరారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి అమ్మిరాజు రైతులతో చర్చించారు. గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం లేక ఇబ్బంది పడుతున్నట్లు ఆయన తెలిపారు. స్థలం కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయంలో లేఖ ఇచ్చినట్టు వివరించారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రెండు రోజుల్లో చెత్తను ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించే ఏర్పాటు చేస్తానన్నారు.

పీహెచ్‌సీకి సామగ్రి అందజేత



దొమ్మేరు పీహెచ్‌సీకి అవేర్ గ్రూపు సంస్థ అందజేసిన సామగ్రి

కొవ్వూరు: దొమ్మేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హైదరాబాద్‌కి చెందిన అవేర్ గ్రూపు సంస్థ ప్రతినిధులు బుధవారం వివిధ సామగ్రిని అందజేశారు. రోగులను తరలించేందుకు వినియోగించే స్ట్రక్చర్, వీల్ చైర్, ఇంజక్షన్ ట్రాలీ, ఓపీ టేబుల్, తాగునీటిని శుద్ధి చేసే ప్యూరిఫయర్ తదితర సామగ్రిని అందజేశారు. అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్, ప్రాజెక్టు డైరెక్టర్ పి.వరుణ్, ఆసుపత్రి వైద్యాధికారి ఎస్. ధర్మరాజు, పీహెచ్‌సీ సిబ్బంది, ఎస్‌బీఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెరువు గట్టు ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

- ఆక్రమణలను అడ్డుకున్న గౌడ సంఘం
- హైకోర్టు ఆదేశాలతో తొలగింపు పనులు చేపట్టిన అధికారులు



చిడిపి గ్రామంలో చెరువు గట్టు ఆక్రమణల తొలగింపును అడ్డుకున్న గౌడసంఘం సభ్యులు

కొవ్వూరు: చిడిపి గ్రామంలో రజకుల కులవృత్తి కోసం కేటాయించిన చెల్లాయమ్మ చెరువు గట్టు ఆక్రమణలకు గురైందని స్థానిక రజక సంఘం హైకోర్టును ఆశ్రయించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి పీఎస్ రామకృష్ణ పోలీసు, రెవెన్యూ అధికారుల సహకారంతో ఆక్రమణలు తొలగించే పనులు చేపట్టారు. గట్టుపై గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పలువురు గడ్డిమేనులు ఏర్పాటు చేసుకున్నారు. బుధవారం ఆక్రమణ తొలగింపు నిమిత్తం జేసీబీలు ఏర్పాటు చేయడంతో గౌడ సంఘం వర్గీయులు ఆక్రమణల తొలగింపును అడ్డుకున్నారు. చెరువు గట్టుపై కూర్చొనేందుకు అనువుగా సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. విశ్రాంతికి షెడ్డు, చిన్న పెట్టెలో కనకదుర్గ అమ్మవారి ఫోటోను ఉంచి గౌడ వర్గీయులు పూజలు చేసుకుంటున్నారు. అధికారులు ఆక్రమణల తొలగింపునకు పూనుకోవడంతో గౌడ వర్గీయులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో ఇరువర్గాల మధ్య గొడవకు దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయి. చివరకు ఆక్రమణల తొలగింపును అధికారులు తాత్కాలికంగా నిలిపివేయడంతో స్థానికులు శాంతించారు. ఆర్ఐ విశ్వేశ్వరరావు, ఇన్‌చార్జ్ వీఆర్వో సుబ్రహ్మణ్యేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీని యథావిధిగా కొనసాగించాలి

మాజీ మంత్రి తానేటి వనిత



ఆవపాడులో మాట్లాడుతున్న మాజీ మంత్రి తానేటి వనిత

నల్లజర్ల: రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని రాష్ట్ర మాజీ మంత్రి తానేటి వనిత డిమాండ్ చేశారు. బుధవారం ఇటీవల ఆవపాడులో వంగ నారాయణస్వామి మృతి చెందగా, అతని కుటంబ సభ్యులను వనిత పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆమె మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని కాపాడే సంజీవని ఆరోగ్యశ్రీ అన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మానవత్వంతో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆరు నెలల్లోనే ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించక పోవడంతో అవన్నీ వైద్యాన్ని నిలిపివేశాయన్నారు. ఇది నిరుపేద రోగులకు శాపంగా మారిందన్నారు. మరోవైపు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించే పని మొదలు పెట్టిందన్నారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ నిలిచి ఉద్యమిస్తుందన్నారు. అనంతరం ఆమె నల్లజర్ల, సింగరాజుపాలెం, గంటావారిగూడెం, అచ్చన్నపాలెంలలో ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ మండల కన్వీనర్ వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, ఎంపీటీసీ వామిశెట్టి పావనీకుమారి, ముప్పిడి వెంకటరత్నం, అచ్యుత వెంకటస్వామి, నాగు, మద్దూరి నాగేశ్వరరావు, తేజ, మేణ్ణి యువరాజు, తొమంద్రు రమేష్, చేబ్రోలు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో డెంగీ

గోపాలపురం: గ్రామంలో డెంగీ జాడలు కనిపించాయి. ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు నూతంగి జోషఫ్‌కు డెంగీ సోకినట్లు రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రి వర్గాలు బుధవారం తెలిపాయి. దీంతో బాలుడు తల్లిదండ్రులు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న బాలుడిని గోపాలపురంలో వైద్యం చేయించారు. ఎప్పటికీ తగ్గకపోవడంతో రాజమహేంద్రవరం తరలించగా అక్కడి నుంచి రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రిలో చేర్పించినట్లు తండ్రి తెలిపాడు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఉప్పరగూడెం రోడ్డుపక్కన పందులు తిరుగుతున్నా సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని దోమల ఉధృతికి ఎటువంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు తెలిపారు. దీనిపై డాక్టర్ కె.చైతన్యను వివరణ కోరగా జ్వరం లక్షణాలు ఉన్నాయని గత వారం రోజులుగా పారిశుధ్య నిర్వాహణపై సంబంధిత పంచాయతీ అధికారులకు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

ఆక్రమణల తొలగింపు పరిశీలన



ఆక్రమణల తొలగింపు ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పరిపాలన విభాగం రీజనల్ డైరెక్టర్ నరసింహారావు

కొవ్వూరు: పట్టణంలోని మెయిన్‌రోడ్డులో విజయ విహార్ హోటల్ వద్ద ఇటీవల మున్సిపల్ అధికారులు డ్రెయిన్‌పై మూసివేసిన సిమెంటు రాళ్లు, మెట్ల ఆక్రమణల తొలగింపు వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై మున్సిపల్ ఉన్నతాధికార్లకు ఫిర్యాదులు అందడంతో బుధవారం రాజమహేంద్రవరం మున్సిపల్ పరిపాలన విభాగం ఆర్డీ సీహెచ్ నాగ నరసింహారావు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చారు. డ్రెయిన్‌పై ఆక్రమణలు తొలగించిన ప్రదేశాన్ని పరిశీలించి స్థానిక దుకాణదారులతో మాట్లాడారు. సమీపంలో ఉన్న రెండు బిర్యానీ సెంటర్‌ల వద్ద పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఇబ్బందికరంగా ఉంటే అక్కడ కూడా నోటీసులు ఇచ్చి ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు గురించి స్థానిక కమిషనర్ టి.నాగేంద్రకుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అంగన్‌వాడీ కిచెన్ గార్డెన్ పరిశీలన

నల్లజర్ల: పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల్ని విచక్షణ రహితంగా వాడటంతో గాలితో పాటు నీరు, తిండి కలుషితం అవుతున్నాయని వీటిని తింటే శక్తిని ఇవ్వాల్సిన ఆహార ఉత్పత్తులు దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతున్నాయని వీటి నుంచి చిన్నారులు, బాలింతలు, గర్భిణులను రక్షించేందుకు పోతవరంలో 47, 48, 50 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి వివిధ రకాల ఆకుకూరలు, కాయగూరలు పండించే ఏర్పాటు చేసినట్టు పోతవరం ఉపసర్పంచ్ యేలేటి వెంకట సత్యనారాయణ వెల్లడించారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్‌ను ఉపసర్పంచ్‌తో కలసి గ్రామ కార్యదర్శి కె.మోషయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ సంకీర్తన మాట్లాడుతూ గర్భిణులు ఆకుకూరలు, కాయగూరలు తీసుకోవడం ద్వారా వైకల్యంతో కూడిన పిల్లలు జన్మించకుండా నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు అరుణ కుమారి, ఝాన్సీ, నిమ్మి కుమారి, ఆశ నాగ లక్ష్మి పాల్గొన్నారు.

49 మంది సర్వీస్ ప్రొవైడర్ల ఎంపిక

నిడదవోలు : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బుధవారం 49 మంది సర్వీస్ ప్రొవైడర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఒక కుటుంబం - ఒక వ్యాపార వేత్త, వాక్ టు వర్క్‌లో భాగంగా పట్టణ పరిధిలో మహిళా సంఘాల కుటుంబ సభ్యులు ఎవరైనా సర్వీస్ ప్రొవైడర్లుగా పని చేయడానికి ఎంపిక చేస్తామన్నారు. అర్హులైన వారికి నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ జ్యోతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు కుటుంబానికి వైఎస్సార్ సీపీ నాయకుల పరామర్శ

చాగల్లు: చాగల్లులో ఇటీవల మృతి చెందిన వైఎఎస్సార్ సీపీ నాయకులు రాయుడు శ్రీనివాసరావు సంతాప సభ బుధవారం చాగల్లులో జరిగింది. ఈ కార్యక్రమానికి కొవ్వూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, బీసీ సంఘాల జేఏసీ ఉభయ రాష్ట్రాల అధ్యక్షులు మార్గాని నాగేశ్వరరావు, శ్రీనివాసరావులు కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. చాగల్లు, కొవ్వూరు మండల పార్టీ అధ్యక్షులు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, పార్టీ నాయకులు తోట రామకృష్ణ, స్థానిక పార్టీ నాయకులు కౌరు శ్రీనివాసరావు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఉండ్రాజవరం: బాల్య వివాహాలను అరికట్టాలని, బాలికలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా అంతా కలసి పని చేయాలని ఎంపీడీవో రామారావు అన్నారు. ఉండ్రాజవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం కిశోరి వికాసంపై మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు మండల స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సక్సేనా రాజు, ఈవోపీఆర్డీ అంజనేయ శర్మ, ఐసీడీఎస్, అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

రీ సర్వేకు గుడ్డిగూడెం ఎంపిక

గోపాలపురం: మండలంలోని గుడ్డిగూడెం గ్రామాన్ని రీ సర్వేలో భాగంగా ఎంపిక చేశామని తహసీల్దార్ కె. అజయ్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 20 నుంచి గుడ్డిగూడెం గ్రామంలో ఉన్న భూములను రీ సర్వే చేసి రైతుల భూముల వివరాలు, చనిపోయిన యజమానుల వివరాలు సేకరించి గ్రామ రెవెన్యూ అధికారితో అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు రీ సర్వే విధానానికి సహకరించాలని తహసీల్దార్ అజయ్‌బాబు తెలిపారు.

విద్య, వైద్యానికి మానవత పెద్దపీట

గోపాలపురం: విద్య వైద్యానికి మానవత స్వచ్ఛంద సంస్థ పెద్దపీట వేస్తోందని మానవత మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అన్నారు. వేళ్లచింతల గూడెం గ్రామానికి చెందిన కొలూరి శ్రీజ అగర్తలలో ఐఐటీ చదువుతోంది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మల్లిపూడి సతీష్ దంపతులు సతీష్ తండ్రి శ్యామ్యూల్ జ్ఞాపకార్థం బుధవారం ఆమె విద్య నిమిత్తం రూ.50వేల విలువ చేసే ల్యాప్‌టాప్‌ను బాలికకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ అన్న పదానికి సతీష్ మాస్టారు నిరూపించారని కొనియాడారు. మండలంలోని విద్యార్థుల అభివృద్ధికి, వైద్యానికి మానవత సంస్థ పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. కొలూరి శ్రీజకు మానవత మండల ఉపాధ్యక్షుడు రాపాక ఫణి కిషోర్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ వుండవల్లి బోస్, మానవత సభ్యులు గెడ జోగేంద్రప్రసాద్, గుబ్బా లక్ష్మణరావు, కాత్రు బ్రహ్మానందం, కె.నాగరాజు, ముప్పన కృపావరప్రసాద్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

బ్లైండ్ పీపుల్ ట్రస్ట్‌కు విద్యార్థుల వితరణ

గోపాలపురం: మండలంలోని దొండపూడి సెయింట్ మేరీస్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు సేకరించిన రూ.లక్షా 42 వేల నగదును బుధవారం స్నేహ బ్లైండ్ పీపుల్ ట్రస్ట్ సభ్యులకు అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మార్గరేట్, రెజీనాలు తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

డైట్‌లో రంగోత్సవ్ పోటీలు

నల్లజర్ల: దూబచర్లలోని ఉపాధ్యాయ శిక్షణ సంస్థ(డైట్)లో బుధవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో విద్యార్థులకు రంగోత్సవ్ పోటీలు జరిగాయి. విజేతలైన విద్యార్థుల వివరాలను ప్రిన్సిపాల్ కమలకుమారి ప్రకటించారు. వీరంతా ఈనెల 21న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వరికి బీమా గడువు పొడిగింపు

నిడదవోలు : వరి పంటకు బీమా ప్రీమియం చెల్లింపు గడువును ఈనెల 15 వరకు బీమా కంపెనీలు పెంచాయి. ఇప్పటి వరకు బీమా చేయించుకోలేని రైతులు ఆర్‌బీకేల దగ్గరకు వెళ్లి చేయించుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన కులసర్వే (షెడ్యూల్డ్ కులాలు) వివరాలపై అభ్యంతరాల స్వీకరణ గడువును ఈ నెల 12 వరకు పెంచిందని ఆయన పేర్కొన్నారు.

త్యాజంపూడిలో 12 నుంచి ఆటల పోటీలు

దేవరపల్లి: త్యాజంపూడిలో ఈ నెల 12వ ఏతేదీ నుంచి 14వ తేదీ వరకు మండలస్థాయి ఆటల పోటీలను డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు గట్టిం నాని, కొత్తపల్లి తాతారావు, ఎస్.భగత్ తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా సంక్రాంతి సందర్భంగా టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్టు భగత్ తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు జాతీయస్థాయి, అకాడమి క్రీడాకారులు ఉండకూడదన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు ఉంటుందన్నారు. 12న ఉదయం 9 గంటలకు టోర్నమెంట్ ప్రారంభమవుతుందన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో టోర్నమెంట్ జరుగుతుందన్నారు. 12న మండల స్థాయి వాలీబాల్ పోటీలు, 13న అండర్ 17 విభాగంలో కబడ్డీ, ఖోఖో, చెస్, చిత్రలేఖనం, పరుగుపందెం, స్లోసైక్లింగ్, 14న సీనియర్ విభాగంలో గోనె సంచులు, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రజా సంస్కృతి పెంపొందించాలనే ఆశయంతో పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

నిడదవోలు రూరల్: సంక్రాంతి పండగను పురస్కరించుకుని కోడిపందేలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ అన్నారు. మండలంలోని సింగవరంలో రెవెన్యూ, పోలీస్, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కోడిపందేలు, పేకాట, గుండాట, బెల్టుషాపుల నిర్వహణ తదితర అసాంఘిక కార్యక్రమాల నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎస్సై శోభన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.